# 30

# సిలువ యొక్క పెద్ద మాటలు, 3

## 1 యోహాను 2:1, 2

*“ఆయనే మన పాపములకు శాంతికరమైయున్నాడు ...” (1 యోహాను 2:2).*

### “శాంతిపరచుట”

“శాంతిపరచుట” అను పెద్ద పదము, పలుకుట కష్టం మరియు అప్పుడప్పుడు సరిగా ఉచ్చరించబడుటలేదు. ఈ పదము ఒక కష్టమైన విషయమును ప్రదర్శించును. ఎందువలననగా, అన్యుల అలవాట్లువలన విషయం యొక్క ప్రతిష్ఠతను కోల్పోయినది. పిల్లల వెర్రితలంపులను శాంతిపరచులాంటిదిగా అన్యుల విగ్రహములు చిత్రించబడ్డాయి. యేసు దినాలలో “శాంతిపరచుట” అనేది రక్త బలి అర్పణను అర్పించుట ద్వార విగ్రహము యొక్క కోపమును శాంతింపజేయుటను సూచిస్తుంది.

దేవుడు మానవ స్వభావ స్పందన స్థితులను కలిగియుండలేదు; బాధపరచు భావాలను అధిగమించియున్నాడు. మానవాళిని క్షమించుటకు ఆయన ఒక రక్షణను సృష్టించి మరియు పాపంతో న్యాయంగా వ్యవహరించాడు. తనయొక్క వ్యక్తిగత బలి ద్వారా యేసు ఈ శాంతిపరచుటను ఏర్పాటు చేసాడు. ఒక విధములో, దేవుడు మన శిక్షను భరించినాడు! ఈ విధముగా, ఆయన న్యాయం చేయుచు మరియు ఇప్పటికి పాపులను రక్షించుచున్నాడు.

మానవుడు నీతిమంతుడుగా ఉండవలెను, అతని యొక్క పాపపు గుణమువలన నీతిని సృష్టించుకొనలేడు. అది దేవుని వలనైనది, కాని దేవుడు పాపులకు “ఇప్పుడే దానిని ప్రసాదించలేడు.” పాపులు తిరిగి చెల్లించలేరు, లంచము యిచ్చి లేదా వెలగల బహుమతులు యిచ్చి దేవున్ని మెప్పించలేరు. యేసు మనకొరకు పరిపూర్ణమైన, ఆఖరి అర్పణ అయ్యాడు. ఆయన మన శరీరమును మొదట దాల్చి తరువాత మన పాపములను భరించెను. ఆయన మన బలిగాను మరియు మన ప్రధాన యాజకుడుగాను ఉన్నాడు (హెబ్రీయులకు 2:14–18). ఆయన మనకు ప్రభువును మరియు మన రక్షకుడునైయున్నాడు (అపొస్తలుల కార్యములు 2:36). ఆయన మనకు బదులుగా అర్పించబడిన బలియై – యూదుల యొక్క బలులనన్నిటిని నెరవేర్చియున్నాడు. ఆయనయందు ఏ పాపములేదు; మన పాపములకు బదులుగా ఆయన పాపముగా చేయబడ్డాడు (2 కొరింథీయులకు 5:17–21).

పాపము యొక్క ఘోరత్వాన్ని శాంతిపరచుట ఆచరణలోకి తెస్తుంది. కోపము లేని ప్రేమ మానసిక భావముతో కూడినది. దైవికమైన కృప ఒక దైవికమైన సొంత బలిచేత

దైవికమైన ఉగ్రతను సంతుష్టిపరచును.

## "పరిహారము చెల్లించుట"

పాపులు తమను తాము రక్షించుకొనుట అసాధ్యమని క్రొత్త నిబంధన తెలుపుచున్నది. క్రైస్తవ్యము మాత్రమే రక్షకుడిని కలిగియున్నది, ఆయనే యేసు.

శాంతిపరచుట (సమాధానపరచుటతో ఫలితముగా) పరిహారము చెల్లించుట (ప్రాయశ్చిత్తార్థం చేసే కార్యము) ద్వారా సాధ్యము చేయబడినది. శాంతిపరచుట మరియు పరిహారమును చెల్లించుట చాలా దగ్గర కవల పదములు, వాటిని వేరు చేయడము కష్టం. ఒక పాపమును నీవు పరిహరించుకొందువు, అయితే ఒక వ్యక్తిని శాంతిపరచుదువు. పరిహారము చెల్లించుట అనునది ఒక సిద్ధాంతపరమైన సత్యం; శాంతిపరచుట అన్నది ఒక సిద్ధాంతపరమైన సత్యమును ఒక వ్యకితగతమైన ఆచరణకు అన్వయించుకొనుట. పరిహారము చెల్లించుట దోషమును తీసివేయుట; శాంతిపరచుట అనగా పాపమువలన వచ్చు దైవికమైన కోపమును తొలగించునది.

యేసు మన "కరుణాపీఠం" (రోమీయులకు 3:25, 26) అయియున్నాడు. మన యొక్క నీతి ఒక విశ్వాసపు - నీతిగా ఉన్నది. అది క్రీస్తు ద్వారా వచ్చినది. యేసు యొక్క రక్తము మన యొక్క పరిహారపు బలి. మానవుని యొక్క పాపమునకు న్యాయము తీర్చబడిన స్థలము సిలువ. పరిహరించుటకు పరిహారము వెల చెల్లించబడ —ాలి (1 యోహాను 2:1, 2); శాంతిపరచుట అనగా దేవుని నీతిని సంతృప్తిపరచడం. మనలను వెల చెల్లించి కొన్నాడు మరియు యేసునందు మన విశ్వాసముద్వారా మనలను నీతిమంతులుగా ఒక నీతిమంతుడైన దేవుడు ప్రకటించాడు. మన పాపముకొరకు యేసు వెల చెల్లించుటవలన మనము క్షమించబడినవారముగా ప్రకటించబడినాము (చూడు హెబ్రీయులకు 2:17, 18; 1 యోహాను 4:9-11).

యేసు మన "పస్క" అయ్యున్నాడు (1 కొరింథీయులకు 5:7). ఆయన మన పాపములను కప్పివేశాడు, దేవుడు వాటిని ఆయన వెనుక వేసుకొన్నాడు (చూడు యెషయా 38:17).

ముక్కోపంతో దేవుడు సిలువకు దూరముగా నిలబడలేదు. మన దురదృష్టకర పరిస్థితిలో ఆయన తనకు తానుగానే జోక్యంపుచ్చుకొన్నాడు. క్రీస్తునందు, మన పాపములకొరకు శిక్షను తానే భరించాడు - యాంత్రీకమైన ప్రత్యామ్నాయంగా కాదు, కాని లోతైన మిక్కిలి వ్యక్తిగతమైన ప్రేమయందు. సిలువ ద్వారా తప్ప దేవుడు మనలను క్షమించలేడు మరియు క్షమించడు మరియు అంగీకరించడు.

## "ఆపాదించుట"

ఆపాదించబడిన నీతి లోతైనదైనప్పటికి సామాన్యమైనది. పాప మానవుడ ు నీతిమంతుడు కాలేదు; కావున, ఆపాదించబడిన నీతి మాత్రమే అతను పొందగలిగినటువంటి నీతి. నీతిమంతుడుగా తీర్చబడుట అనునది "సువార్త యొక్క ఉన్నతమైన వైరుధ్య"మని పిలువబడినది. క్షమాపణద్వారా, పాపులను న్యాయమైన

వారుగా లేదా నీతిమంతులుగా చేసెను (రోమీయులకు 8:1, 2).

ఒకరి ఖాతాలోని ధనమును తమ ఖాతాలోనికి మార్చుటను ఉద్దేశించే లావాదేవీయులకు సంబంధించిన పదము ఆపాదించడము. మన పాపములు క్రీస్తునకు ఆపాదించబడినవి, మరియు, పౌలు చెప్పినట్లుగా, "విశ్వాసము ఆధారముగా దేవుని యొద్దనుండి నీతి మనకు వచ్చుచున్నది" (ఫిలిప్పీయులకు 3:9; చూడు యెషయా 53:5, 6, 10, 11; రోమీయులకు 4:11; 14:9; 1 పేతురు 2:24). ఫిలిప్పీయులకు 3:7-11ను చదవండి మరియు మరలా చదవండి. మనము కృపను ప్రశంసాయోగ్యతగలదిగా సూచించ యిష్టపడుతాం, కాని కృప యొక్క యోగ్యతను కట్టలేం! "క్రీస్తునందు దేవుడు మానవుని కొరకిచ్చే రక్షణలోని అతి చిన్న భాగమును కూడా మానవుడు ఒక లక్ష సంవత్సరములు నీతిమంతుడుగా జీవించినను దాని కొరకు ఏమి చేయలేడు"[1] అని బర్టన్ కఫామ్‌న్ సరిగానే చెప్పాడు. ముందుముందు, ఆపాదించబడిన నీతి మానవుని గర్వమును తొలగించును. రక్షణలో ప్రశంసించదగిన ఒకే పని ఏమనగా అది సిలువే.

## "క్రయధనం"

బాగా తెలిసిన మరియు మిక్కిలి అపార్థము చేసుకొనే ప్రాయశ్చిత్త లక్షణంలో "క్రయధనం" ఒకటి. బానిసలను విడిపించుటకు వెలచెల్లించుకొనేదే క్రయధనం, మరియు పాపులే పాపమునకు దాసులైనవారు. సాతాను ఎప్పటికి నిశ్శబ్దముగా ఉండునట్లు దేవుడు సిలువ యొద్ద చేసాడు (మత్తయి 20:28; గలతీయులకు 3:13; 1 తిమోతి 2:5, 6; తీతు 2:14, 15), అక్కడే మనలను విడిపించుటకు గొఱ్ఱెపిల్ల యొక్క రక్తము మనకొరకు ఇవ్వబడినది. అపవాది తనయొక్క గొప్ప విజయమని దేనిని అనుకొన్నాడో, అదే తన అంతిమ ఓటమి అయినది! యేసు మనకొరకు చనిపోయాడు - మన పాపమునకు ఒక క్రయధనముగా మరియు మన మరణమునకు ఒక బదులుగా. ఆయన ఒక కారణము కొరకు ప్రాణ సమర్పణను చేసినవానివలె కాక, ఆయన మనకొరకు ఒక క్రయధనంగా ఆయన జీవితమును ఉచితముగా యిచ్చాడు. పాపము క్షమించబడునట్టు యేసు చేసాడు. మరియు మానవుడు రక్షింపబడగలడు. హల్లెలూయా, మన విమోచకుడు జీవిస్తున్నాడు!

ఎవరి కొరకు ఈ క్రయధనమును చెల్లించబడినది? దేవుడు పావులను సాతానునుండి వెనుకకు కొనలేదు. దేవుడు ఎవరితోను సంప్రదించలేదు. మనము "పాపమునకు అమ్మబడినవారము" (రోమీయులకు 7:14; NKJV), కాని మనము సాతానుకు అమ్మబడలేదు. సాతాను కాదు, దేవుడే సిలువ యొద్ద తృప్తిపడ్డాడు (1 యోహాను 2:1, 2). అపవాది "నిందించువాడు" (ప్రకటన 12:9, 10). పాపమును శిక్షించకుండా దేవుడు పరిశుద్ధుడుగా ఉండలేడు. పాపమునకు పరిహారము చెల్లించవలసియుండినది.

సమాజము కొరకు క్రయధనం చెల్లించలేదు. పాపముతో వ్యవహరించుటకు సమాజమునకు చట్టము లేదు కోర్టు లేదు. పరిశుద్ధుడును నీతిమంతుడైన దేవునిని

తృప్తిపరచునట్లుగా క్రయధనం చెల్లించబడినది. క్రయధనం చెల్లించబడిన వారముగా రుణగ్రస్తుడు మొత్తంనకు సొంతదారుడైయున్నాడు. పాపము వలనైన అవమానమునకు సంతృప్తి పరచుటకే క్రయధనం చెల్లించడం జరిగింది. ధర్మశాస్త్రం యొక్క శిక్ష చెల్లించబడింది (రోమీయులకు 6:23), దాని పవిత్రతను నిలుపుకొనడం జరిగింది. పాపము యొక్క తీవ్రతను క్రయధనం ప్రదర్శిస్తున్నది. మనము సువార్త నమ్మి మరియు లోబడినప్పుడు రక్షణ ఒక బహుమతిగా మనకు ఇవ్వబడుచున్నది. యేసు సాతానును పడద్రోయడమే గాక, పాపముతో కూడా వ్యవహరించినాడు. పాపమును గెలిచి, యేసు మరణమును జయించినాడు. ఆయన యొక్క అద్భుతమైన కృపచేతనే తప్ప పాప - రుణము చెల్లించబడదు.

విమోచింపబడినవారు విమోచన అనగా ఏమిటో ఎప్పటికి మరచిపోకూడదు!

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]James Burton Coffman, *Commentary on Romans* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1973), 122.